Cell: 93953 85229
86887 83383
Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
hmda GHMC RERA
TC
TAGARAM CONSTRUCTIONS DREAM TO REALITY
GSTIN : 36AALCT0108J1ZD
CIN :U68200TS2024PTC185715
TAGARAM
CONSTRUCTIONS PRIVATE LIMITED

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 164 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | మంగళవారం 19 నవంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-



# అల్లం కాదు..విషం

## యాసిడ్‌తో అల్లం పేస్ట్!..

- హైదరాబాద్‌లో ప్రముఖ హొటళ్లకు సరఫరా
- ఉలిక్కిపడేలా చేసే కల్తీ బాగోతం బయటపడింది
- 1500 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టు
- అధికారులు బోయినపల్లి లో సీజ్
- ఈ కేటుగాళ్లు దీనిని అంతటిని నగరంలోని ప్రముఖ హొటళ్లు, రెస్టారెంట్లకు సరఫరా

**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్ నగర వాసులు ఉలిక్కిపడే ఘటన మరొకగా వెలుగులోకి వచ్చింది. జంట నగరాల్లో ప్రముఖ హొటళ్లు, రెస్టారెంట్లలో లొట్టలేసుకుంటూ తినే ప్రతి ఒక్కరూ ఈ విషయం తెలిస్తే వామ్మో ఇంత కాలం మనం తింటుంది...అల్లం పేస్టునా..లేక యాసిడ్ నా అని గుండెలు చేత్తో పట్టుకుంటారు. గత కొంత కాలంగా పదే పదే అల్లం వెల్లుల్లి పేస్టుల కల్తీ సంఘటన గురించిన వార్తలు చాలా వెలుగులోకి వచ్చాయి. వాటిని మనం అంతా చూసిన సంగతి తెలిసిందే.ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి.. కల్తీలు జరుగుతున్నాయని.. ఆ కల్తీ సరుకు హొటళ్లు, రెస్టారెంట్లకు వెళ్తోందని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ కూమా మనం అలాంటి కల్తీ సరుకు వాడే హొటళ్లలోకి వెళ్లట్లేదు.. అలాంటి దరిద్రాన్ని వాడే రెస్టారెంట్లలోని ఫుడ్ తినట్లేదని అనుకుంటున్నారు.అయితే.. అధికారుల దాడుల్లో ఇన్ని రోజులు 10 కిలోల నుంచి మొదలు 100 కిలోల వరకు కల్తీ అల్లం వెల్లుల్లిని సీజ్ చేసిన కేసులు మాత్రమే ఉన్నాయి.

మిగతా »»3లో

## ఢిల్లీలో ఒక రోజు ఉంటే

# 49 సిగరెట్లు తాగినట్టే...



- ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిన వాయు కాలుష్యం
- పరిశ్రమలు, వాహనాల రద్దీ ఉన్నచోట దారుణంగా పరిస్థితి
- ఏ రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందన్న దానిపై 'ఏక్యూఐ' వెబ్ సైట్ గణాంకాలు

మిగతా »»3లో

**ఢిల్లీ / శాసనసభ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత దారుణ పరిస్థితికి చేరింది. ఇప్పటికే ప్రాథమిక పాఠశాలలు మూసివేసి, పిల్లలకు ఆన్ లైన్ లో తరగతులు నడిపిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి మరింత దిగజారిందని, ఏక్యూఐ స్థాయిలు ఏకంగా 978కి చేరాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఢిల్లీలో ఒక రోజు (24 గంటలపాటు) ఉండి, ఆ వాయువులను పీల్చుకుంటే ఏకంగా 49 సిగరెట్లు తాగడంతో సమానమని పేర్కొంటున్నారు. గాలి కాలుష్యం, ఇతర వాతావరణ అంశాల సమాచారాన్ని అందించే 'ఏక్యూఐ డాట్ ఇన్' గణాంకాలు ప్రమాదకర పరిస్థితిని స్పష్టం చేస్తున్నాయని వివరిస్తున్నారు.

## భాజపా నేతలకు భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి పొన్నం



**శాసనసభ / హైదరాబాద్ :** దేశంలో జనాభా ప్రాతిపదికన అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం కల్పించాలన్నదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధ్యేయమని.. ఆ దిశలోనే ఆయన ముందుకు వెళ్తున్నారని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.భారత్ జోడో యాత్ర ఫలితంగా రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణలో కులగణన చేపట్టినట్లు వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా బల్లార్ష, చంద్రపూర్, రజురా నియోజకవర్గాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పొన్నం పాల్గొన్నారు.

మిగతా »»3లో

## కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదు



**శాసనసభ / హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదన్నారు. సీఎం రేవంత్‌ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారు.. ఆ విషయం తెలుసు అన్నారు. మీకు ఆ హక్కుంది.. మేము మీకు అండగా ఉంటామని ఆయన వ్యాఖ్యానించారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి.. మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

మిగతా »»3లో

## బ్రెజిల్‌లో ప్రధాని మోడీకి సంస్కృత మంత్రాలతో ఘన స్వాగతం



3లో

**ఢిల్లీ / శాసనసభ :** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం(నవంబర్ 16) సాయంత్రం మూడు దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో జీ 20 సదస్సు జరిగే బ్రెజిల్‌తో పాటు భాగంగా నైజీరియా,గ్యామ్ దేశాల్లో మోడీ పర్యటించనున్నారు. అయితే తాజాగా సోమవారం తెల్లవారు జామున ప్రధాని బ్రెజిల్‌కు చేరుకున్నారు. నేడు రియో డీజెనిరోలో జరిగే జీ-20 సదస్సులో నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు దేశాధినేతలతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా మోడీకి అక్కడున్న భారత సంతతికి చెందిన జనాలు, బ్రెజిల్ అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.

# ఫార్మా కంపెనీపై ఎందుకంత ప్రేమ..

## సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ డీకే అరుణ



- సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది
- ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా
- ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన

**శాసనసభ / హైదరాబాద్ :** కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీకి స్థలం ఇవ్వని గ్రామస్తులపై దాడి ఘటనను బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు.

మిగతా »»3లో

# ప్రశ్నిస్తే సంకెళ్లు..!

# నిలదీస్తే అరెస్టులు..!!

## కొణతం దిలీప్ అరెస్టుపై మండిపడ్డ కేటీఆర్



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను పోలీసులు మళ్లీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దిలీప్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే సంకెళ్లు వేయడం.. నిలదీస్తే అరెస్టు చేయడం సరికాదన్నారు కేటీఆర్.నియంత రాజ్యమది.. నిజాం రాజ్యాంగమిది..అని రేవంత్ రెడ్డి సర్కార్‌ను దుయ్యబట్టారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపినందుకే కొణతం దిలీప్ అరెస్ట్.. విచారణకు రమ్మని పిలిచి అక్రమంగా అరెస్ట్ చేస్తారా?అని ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు.ఎన్నాళ్లు ఈ అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తావ్! ప్రజాస్వామ్య ప్రేమికులం.. ప్రజాస్వామ్యబద్ధంగానే ఎదుర్కొంటాం! అని తేల్చిచెప్పారు కేటీఆర్. నీ అక్రమ అరెస్టులకో.. నీ ఉడత బెదిరింపులకో.. భయపడం..! నీ అక్రమ అరెస్టులకు భయపడేవాడు ఎవరూ లేరిక్కడ అని కేటీఆర్ స్పష్టం చేశారు. చివరగా జై తెలంగాణ అని పేర్కొంటూ కేటీఆర్ తన ట్వీట్‌ను ముగించారు.



## కేటీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మిగతా »»3లో

# చావడానికైనా సిద్ధం..

## భూములు ఇచ్చేది లేదు : లగచర్ల బాధితులు



3లో

# రూ.75 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ ట్రాప్‌కు చిక్కిన సర్వేయర్



శాసనసభ / హైదరాబాద్ : ఏసీబీకి ఓ అవినీతి చేప చిక్కింది. తూర్పు గోదావరి జిల్లా రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మారావు ఏసీబీ ట్రాప్‌కు చిక్కాడు. ఏసీబీ డీఎస్పీ ఎం.కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక శాఖకు చెందిన బృందం దాడి చేసింది.ఎలకొలను గ్రామానికి చెందిన బి.రాముడు నుంచి లంచం డిమాండ్ చేశాడు సర్వేయర్ చిక్కాల ధర్మారావు. ఈ క్రమంలో ఆ వ్యక్తి ఏసీబీని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఓ పథకాన్ని రచించారు. రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మా రావు రూ. 75 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుకున్న బృందంలో ఇన్‌స్పెక్టర్ ఎన్‌వీ భాస్కర్ రావు, డి.వాసుకృష్ణ, వై సతీష్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# వేములవాడ రాజన్న క్షేత్రం అభివృద్ధికి రూ.127.65 కోట్లు



శాసనసభ / హైదరాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ఈ నెల 20 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేములవాడ పట్టణాభివృద్ధికి వరాల జల్లు కురిపించనున్నారు.అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి కోసం రూ.127.65 కోట్లు మంజూరు చేసి, ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు గాను రూ.76 కోట్లు, ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ.47.85 కోట్లు, మూలవాగు బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేస్తారు, అలాగే కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ఎస్పీ కార్యాలయాన్ని వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వేములవాడలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు.

# హైదరాబాద్‌లో పలు చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

- పీసీబీతో కలిసి పని చేయాలని హైడ్రా నిర్ణయం
- పీసీబీ మెంబర్ రవితో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ
- కాల్వలు, చెరువుల్లోకి మురుగునీరు రాకుండా చేపట్టాల్సిన చర్యలపై చర్చ



శాసనసభ / హైదరాబాద్ : చందానగర్ డివిజన్ పరిధిలోని భక్షికుంట, రేగుల కుంట చెరువులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సందర్శించారు. తక్కువ నిధులతో ఈ చెరువులను అభివృద్ధి చేసిన తీరును క్షేత్ర స్థాయిలో లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందిన ఆనంద్ మల్లిగవాడ్ వివరించారు.చెరువుల్లోకి మురుగు నీరు చేరకుండా మళ్లించిన తీరును హైడ్రా కమిషనర్ పరిశీలించారు. అపర్ణ హిల్ రాక్ గేటెడ్ కమ్యూనిటీ వాళ్లు %యూ% ద్వారా మురుగు నీటిని శుద్ధి చేసి కాలువలోకి మళ్లిస్తున్న తీరును హైడ్రా కమిషనర్ పరిశీలించారు. దీప్తిశ్రీ నగర్‌లోని రేగులకుంట చెరువులో నీటి స్వచ్ఛతను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్థానికులతో మాట్లాడారు.దీప్తి శ్రీ నగర్‌లో ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాన్ని ప్రైవేటు పరం చేయాలని నిర్ణయించిన వారిపై హైడ్రా కమిషనర్‌కు స్థానికుల ఫిర్యాదు చేశారు. దాదాపు 5 వేల గజాల స్థలం కబ్జా కాకుండా చూడాలని స్థానిక హైడ్రా అధికారులను కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. రేగులకుంట, భక్షికుంట మాదిరే నగరంలో 10 చెరువులను మొదటి దశలో అభివృద్ధి పనులు చేపడతామని హైడ్రా కమిషనర్ మీడియాకు వెల్లడించారు. చెరువులతో పాటు వివిధ కాలనీల్లో పార్కుల కోసం ఇతర ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాలను హైడ్రా కాపాడుతుందని రంగనాథ్ చెప్పారు.

# మనిషి ఎక్స్ రే మాదిరిగా సర్వే జరుగుతుంది

శాసనసభ / హైదరాబాద్ : సమగ్ర కుటుంబ సర్వే శాస్త్రీయంగా జరుగుతుందని, హడావుడి లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఇవాళ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..మనిషి ఎక్స్ రే మాదిరిగా సర్వే జరుగుతుందన్నారు. కోటి 16 లక్షల 14 వేల 349 కుటుంబాలు ఉన్నట్టు అంచనా వేస్తున్నట్లు, 9వ తేదీ నుంచి సర్వే జరిగుతోందని, ఇప్పటివరకు 58.3% అంటే 67 లక్షల 76 వేల 203 కుటుంబాల సర్వే జరిగిందన్నారు మంత్రి పొంగులేటి. ఏ కుటుంబానికి ఏమి అవసరం? ఏ గ్రామానికి ఎం అవసరం అనేది సర్వే ద్వారా ప్రభుత్వానికి తెలుస్తుందన్నారు. ములుగు జిల్లా, నల్గొండ, జనగామ జిల్లాల్లో అధిక శాతం సర్వే పూర్తి అయ్యిందని, హైదరాబాద్ లో 37 శాతం సర్వే జరిగిందన్నారు. చేసిన సర్వేను ఫార్మేట్ ప్రకారం కంప్యూటరికరణ జరుగుతుందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈనెల 30తో సర్వే ప్రక్రియ పూర్తి అవుతుందని, సరైన మార్గంలో సర్వే జరుగుతుందన్నారు. అంతేకాకుండా..' ఉనికి ప్రశ్నార్థకం గా మారిన సమయంలో ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. సర్వే అయితే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రాకుండా పోతాయని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఈ సర్వే వల్ల ఎలాంటి పథకాలు ఆగిపోవు. అర్హులైన వారికి పథకాలు తప్పకుండా వస్తాయి. సర్వేలో ప్రతి ఒక్కరూ తమ



వివరాలు నమోదు చేసుకోండి. ప్రతిపక్షాలు చెప్పేవన్ని నమ్మొద్దని ప్రభుత్వ విజ్ఞప్తి. రాజకీయ లబ్ధి కోసమే సర్వే పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో మీరు చేసిన సర్వేని పేద ప్రజలకు మంచి చేసే పనులు ఏమైనా చేశారా? సర్వే వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఎందుకు పెట్టలేదు. ఆ సర్వే వివరాలు ఇప్పటికీ మాకే తెలియదు. సర్వే ద్వారా ప్రజల ఆస్తులను తెలుసుకుని మీ ఆస్తులుగా ట్రాన్స్ ఫర్ చేసుకుని మీ ఆస్తులు పెంచుకోవడానికి మీకు సమగ్ర కుటుంబ సర్వే ఉపయోగపడింది. మీరు గత సర్వే వివరాలు ఎందుకు బయట పెట్టలేదు? మీ బావ భామర్ధి కుటుంబాలు కూడా సర్వేలో పాలు పంచుకోవాలి. ఎమ్మెల్సీ కవిత సర్వేలో పాల్గొన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం తరుపున అభినందనలు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# ఇప్పటి వరకు 13.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

శాసనసభ / హైదరాబాద్ : ఇప్పటి వరకు 13.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ..కొనుగోలు చేసిన ధాన్యం ఖరీదు 3,045.76 కోట్లు అని, సన్నాలకు 9.21 కోట్ల బోనస్ చెల్లింపులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 23 నాటికి90 శాతం బోనస్ చెల్లింపులు అవుతాయన్నారు. సాంకేతిక కారణాలతో చెల్లింపులలో జాప్యం అయ్యిందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరాంతంలో పిడిఎస్ బియ్యం నిలువరింపు చేస్తున్నట్లు, జనవరి నుండి సన్నబియ్యం పంపిణీకి ప్రభుత్వ మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో 2.81 లక్షల మందికి ప్రయోజనం కలగనుందన్నారు. లొసుగులను అడ్డుకునేందుకే ధాన్యం కొనుగోలులో సంస్కరణలు తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు.పాత పాలసీలో లోపాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని, 2014 నుండి 2023 వరకు కార్పొరేషన్ పై 58,623 కోట్ల భారం పడిందన్నారు. సంవత్సరంలోగా 11,608 కోట్ల రికవరీ చేస్తామని, బ్యాంక్ గ్యారెంటీ పై



అపోహలు వద్దన్నారు.సియంఆర్ బియ్యం ప్రభుత్వానికి చేరంగానే బ్యాంక్ గ్యారెంటీ వాపస్ వస్తుందన్నారు. బ్యాంక్ గ్యారెంటీతో మరోదానికి ముడి పెట్టె ప్రసక్తి లేదని, లీజ్ పేరుతో మోసాలను అరికట్టేందుకే నో డ్యూస్ సర్టిఫికెట్లు తప్పనిసరి అని ఆయన అన్నారు. ప్రభుత్వ పరంగా ధాన్యం కేటాయింపులు ఉండవని, ధాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడ్డ వారికి కేటాయింపులు ఉండవన్నారు. అవకతవకలకు పాల్పడ్డ మిల్లర్లు 362 మందని, అవకతవకలకు పాల్పడని రైస్ మిల్లర్లకు 10%బ్యాంక్ గ్యారెంటీ,అసలు పెనాల్టీ చెల్లించిన వారికి 20 శాతం విధిస్తున్నామన్నారు.

# నాగాలాండ్ అభివృద్ధిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష

శాసనసభ / హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాగాలాండ్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సమీక్షిస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు (సోమవారం) ఉదయం ఢిల్లీ నుండి బయలుదేరి దిమాపూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న బండి సంజయ్ కుమార్ అక్కడి నుండి ప్రత్యేక హెలికాప్టర్లో నాగాలాండ్ రాజధాని కొహిమాకు వెళ్లారు. నేరుగా నాగాలాండ్ రాష్ట్ర సచివాలయానికి చేరుకున్న బండి సంజయ్ కుమార్ కు చీఫ్ సెక్రటరీ జాన్ ఎ ఆలంతో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, సంక్షేమం, రవాణా, జల్ శక్తి రంగాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. 20 లక్షల జనాభా కలిగిన నాగాలాండ్ రాష్ట్రంలో వివిధ కార్యక్రమాల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, రోడ్ కనెక్టివిటీ విషయంలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. విద్య, వైద్య సౌకర్యాల విషయానికొస్తే... రాష్ట్రంలో ఒకే మెడికల్ కాలేజీ ఉందని దీనిని ఎయిమ్స్ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగించాలని అధికారులు కోరారు. రాష్ట్రంలో ఎన్ఐటీ మినహా ఒక్క ఇంజనీరింగ్ కాలేజీ కూడా లేదని తెలిపారు. కొండ ప్రాంతాల మధ్యనున్న కొహిమా నుండి డిమాపూర్ వరకు ఉన్న రహదారికి ప్రత్యామ్నాంగా మరో రహదారి అవసరముందని అధికారులు ప్రతిపాదించారు. పీఎం విశ్వకర్మ పథకంపట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. స్కిల్ డెవలెప్ మెంట్, సంక్షేమ పథకాల అమలుపైనా అధికారుల నుండి పలు వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ…ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపట్ల నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. ఏటా రూ.2.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. నిధుల వినియోగం, కార్యక్రమాల అమలు తీరుపై 15 రోజులకు ఒకసారి ఆయా రాష్ట్రాల్లో సమీక్షిస్తోందన్నారు. అందులో భాగంగానే తాను వచ్చానన్నారు. కేంద్ర మంత్రిత్వశాఖలు ఖర్చు చేసే మొత్తం బడ్జెట్ లో 10 శాతం మేరకు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికే కేటాయిస్తు



న్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలతో సమానంగా నాగాలాండ్ సహా ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే మోదీ అభిమతమన్నారు. మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం,వ్యవసాయం,రవాణా సేవలన్నీ అందించాల్సిన అవసరం ఉందన్నారు.అట్లాగే కనీస మౌలిక సదుపాయాలన్నీ అందుబాటులోకి తేవడంతోపాటు మారుమూల అటవీ,కొండ ప్రాంతాల్లో నివసించే ప్రతి కుటుంబానికి జల్ జీవన్ మిషన్ కింద తాగు నీటిని అందించాలని కోరారు.వీటితోపాటు కేంద్ర ప్రభుత్వం ఈసారి 'ఆయిల్‌పాం'పంటలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి బడ్జెట్ లో 11 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.గతంలో 27వేల టన్నుల దిగుబడికే పరిమితం కాగా, ఈసారి 11 లక్షల 20 వేల టన్నుల ఆయిల్ పాం ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆయిల్ పాం సాగు విషయంలో నాగాలాండ్ రైతుల నుండి వస్తున్న ఫీడ్ బ్యాక్, గతంలో పోలిస్తే ఏ మేరకు ఆయిల్ పాం సాగు విస్తీర్ణం పెరిగిందనే వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.అట్లాగే సోషల్ వెల్ఫేర్ ప్రోగ్రాంలో భాగంగా నాగాలాండ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా ఆరా తీశారు.ఆ ఫలాలను క్షేత్రస్థాయిదాకా తీసుకెళ్లే విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులపై లోతుగా ఆరా తీయడం తోపాటు కేంద్రం నుండి ఏరకమైన సహాయ సహకారా లు స్థానిక ప్రజలు ఆశిస్తున్నారనే అంశంపైనా ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో నాగాలాండ్ హోం కమిషనర్ ఆర్. వ్యాసన్, హోంశాఖ సహాయ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఆంధ్ర వంశీ ఐఏఎస్ పాల్గొని కేంద్ర పథకాల అమలు తీరుపై అధికారుల నుండి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు రేపు నాగాలాండ్ లోని వెనుకబడిన ప్రాంతాల్లో బండి సంజయ్ పర్యటించి అధికారులు, ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నారు.

# సోషల్ మీడియాలో పాక్ నటి ప్రైవేటు వీడియో లీక్.. ఖండించిన మథిర



శాసనసభ / డెస్క్ : సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక విచ్చలవిడితనం పెరిగిపోయింది. ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తున్నాయి. సెన్సార్ లేకపోవడంతో ఇష్టానురీతిగా వీడియోలు పోస్టులు చేస్తున్నారు.దీంతో కొందరి వ్యక్తిగత జీవితాలు బద్నాం అవుతున్నాయి. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. కంటెంట్ పోస్టు చేసేవాళ్లలో మార్పు రావడం లేదు. తాజాగా పాకిస్థాన్‌కు చెందిన ఒక ఇన్‌ఫ్లుయెనర్స్‌కు చెందిన ఒక ప్రైవేటు వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.పాకిస్థాన్‌లో టీవీ యాంకర్‌గా పనిచేస్తున్న మథిర మహ్మద్‌కు చెందిన ప్రైవేటు వీడియోలు వైరల్‌గా మారాయి. ఈమె మోడల్, డ్యాన్సర్, సింగర్, నటిగా పేరు ప్రఖ్యాతలు స్పందించింది. సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉంటారు. లక్షల సంఖ్యలో ఫాలోవర్లు కూడా ఉన్నారు. తాజాగా ఆమె వ్యక్తిగతమైన వీడియో ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. అయితే ఈ వీడియోను మథిర ఖండించారు. తన పేరు, ఫొటోలను దుర్వినియోగం చేస్తూ ఫేక్ కంటెంట్‌ను వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి చర్యలకు తనను దూరంగా ఉంచాలంటూ ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.ఇటీవల పాకిస్థాన్ టిక్‌టాక్ స్టార్ ఇమ్షా రెహ్మాన్ కూడా ప్రైవేట్ వీడియో ఇలానే వైరల్ అయ్యింది. ఆమె వ్యక్తిగత దృశ్యాలు ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేశాయి. అయితే ఆ వీడియోను ఆమెనే సోషల్ మీడియాలో పోస్టు చేసిందంటూ నెటిజన్లు విమర్శించారు. ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ఆమె ఉద్దేశపూర్వకంగా ఇలా చేసిందంటూ పలువురు కామెంట్లు చేశారు.

# రైలు లోపల, ట్రాక్‌లపై రీల్స్ చేస్తే జైలుకే..! ఆదేశాలు జారీ



శాసనసభ / డెస్క్ : రైళ్లు, రైల్వే ట్రాక్‌లు, రైల్వే స్టేషన్లలో రీల్స్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంది రైల్వే బోర్డు. రైలు కార్యకలాపాలకు ముప్పు కలిగిస్తే.. రైల్వే ప్రాంగణంలో కోచ్‌లు, ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలకు రైల్వే బోర్డు సిద్ధమైంది.ఈ మేరకు దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్‌లకు కఠినమైన ఆదేశాన్ని జారీ చేసింది. రైళ్లలోనూ, రైల్వే ట్రాక్ లపై రీల్స్ చేస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుంది. రైల్వే భద్రతకు ముప్పు కలిగించే సెక్షన్ల కింద రీల్ చేసే వారిపై కేసు నమోదు చేస్తామని రైల్వే బోర్డు లేఖలో పేర్కొంది.సోషల్ మీడియాలో వైరల్‌గా మారేందుకు రైళ్లు, రైల్వే ట్రాక్‌లపై రీల్స్ చేస్తున్నారు. ముఖ్యంగా యువకులు రైల్వే ట్రాక్‌ల వద్ద యాక్షన్ రీల్స్ చేసేందుకు రైల్వే ట్రాక్‌పై రాయి లేదా ఏదైనా వస్తువు ఉంచి కొన్ని ప్రయోగాలు చేస్తున్నారు. అనుకోకుండా ట్రైన్స్ వస్తే తప్పించుకొనే ఛాన్స్ లేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. వారితో పాటు రైల్వే ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారు. ఈ క్రమంలో అలాంటి వారిపై రైల్వే యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుంది. రైలు లోపల లేదా రైలు పట్టాలపై రీల్స్ చేసే వ్యక్తులపై RPF కేసు నమోదు చేయనుంది. రీల్స్ చేసేవారు రైలు కార్యకలాపాలకు ముప్పు కలిగిస్తే.. కోచ్‌లు, రైల్వే ప్రాంగణంలో ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని రైల్వే బోర్డు తెలిపింది.సోషల్ మీడియాలో కదులుతున్న రైళ్లు, రైల్వే ట్రాక్‌ల పక్కన చేసిన విన్యాసాల వీడియోలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి వీడియోలు చేసి వైరల్‌గా మారి డబ్బు సంపాదించడం కోసం.. తమ ప్రాణాలతో పాటు వేలాది మంది రైల్వే ప్రయాణికుల ప్రాణాలను కూడా పణంగా పెడుతున్నారు. ఈ క్రమంలో అలాంటి వారిని అరికట్టేందుకు రైల్వే బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది.

# సైకో కిల్లర్ కథ.. స్త్రీలే టార్గెట్.. రక్తం వచ్చేలా దాడి చేస్తాడు.. కుదిరితే చంపేస్తాడు



శాసనసభ / డెస్క్ : యూపీలోని గోరఖ్‌పూర్‌లో పట్టుబడ్డ 'సైకో కిల్లర్' అజయ్ నిషాద్ గురించి షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతను మహిళలను చాలా ద్వేషిస్తాడని తెలిసింది.స్త్రీలను హింసించడం, వాళ్ల రక్తం వచ్చేలా దాడి చేయడం ద్వారా ఆనందిస్తాడట. వాస్తవానికి.. నిన్న గోరఖ్‌పూర్‌లోని ఝుంఘా పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన అజయ్ నిషాద్‌ను అరెస్టు చేశారు. గత నాలుగు నెలలుగా ఇదే తరహాలో నేరాలకు పాల్పడుతూ ఆ ప్రాంతంలో భయాందోళనలు సృష్టించాడు నిషాద్. ఒకరిద్దరు కాదు ఐదుగురు మహిళలపై కర్రలు/రాడ్లు లేదా పదునైన ఆయుధాలతో దాడి చేశాడు. అతని దాడిలో ఒక మహిళ కూడా మరణించింది.స్త్రీలు బాధ పడుతుంటే నాకు నచ్చుతుంది: అజయ్ నిషాద్ ఈ మొత్తం విషయాన్ని గోరఖ్‌పూర్ ఎస్పీ (నార్త్) జితేంద్ర కుమార్ శ్రీవాస్తవ వెల్లడిస్తూ.. అజయ్ నిషాద్ సీరియల్ కిల్లర్ కాదని.. కేవలం మహిళలను గాయపరిచేవాడు అని అన్నారు. ఈ యువకుడి దాడిలో మహిళ చికిత్స పొందుతూ మరణించిందన్నారు. అయితే.. ఆ ఘటనలు చేసే తీరు చూసి జనాలు అతడిని 'సీరియల్ కిల్లర్',వారు నొప్పితో మూలుగుతారు. కేకలు వేస్తూ.. ఏడుస్తారు. స్త్రీల బాధలు, వారి శరీరంలోంచి రక్తం ప్రవహించడం నాకు చాలా నచ్చుతుంది. కుదిరితే వాళ్లని చంపేయాలని పిస్తుంది " అని నిందితుడు అజయ్ నిషాద్ పోలీసుల విచారణలో పేర్కొన్నాడు.ఈ అయిదు ఘటనల్లోనూ దాడి తర్వాత, అతను అర్ధరాత్రి తన ప్రియురాలితో మాట్లాడుతున్నట్లు రికార్డులో కనుగొన్నారు. సంఘటనా స్థలంలో తీరుతూనే మాట్లాడేవాడట.అజయ్ నిషాద్ గురించి సంచలన విషయాలు.. నిందితుడు అజయ్ నిషాద్‌కు ఉత్తరాఖండ్‌కు చెందిన ప్రియురాలు సోషల్ మీడియా ద్వారా పరిచయమైంది. ఆమెను కలవడానికి అజయ్ డెహ్రాడూన్ వెళ్లేవాడు. అయితే.. అజయ్ హైస్కూల్ వరకు చదువుకున్నాడు. ఇప్పటికీ ఒంటరిగా ఉన్నాడు. సులభంగా దూరే ఇంటిని ఎంచుకుంటాడు. అర్ధరాత్రి దాటిన తర్వాతే దాడి చేసేవాడు.

శాసనసభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 19 నవంబర్ - 2024

## చేపలో ఈ పార్ట్‌ను పడేస్తున్నారా.? చాలా నష్టపోతారు..



చేపలు ఆరోగ్యానికి ఎంతలా మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చికెన్, మటన్ కంటే చేపలను తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇందులో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ మెదడు ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది.చిన్నారుల్లో ఇది జ్ఞాపకశక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. దీర్ఘకాలంలో వచ్చే అల్జీమర్స్ వంటి సమస్యలు దరిచేరకుండా ఉంచడంలో చేపలు ఉపయోగపడతాయి.అయితే మనలో చాలా మంది చేపల్లో తలకాయను పడేస్తుంటారు. తలకాయను తినడానికి ఇష్టపడరు. అసలు ఇంట్లోకి కూడా తలకాయను తీసుకురారు. చేపలను కొనుగోలు చేసిన దగ్గరే వదిలేసి వస్తుంటారు. అయితే చేప తలకాయతో కూడా ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చేప తలకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. ఇంతకీ చేప తలకాయతో కలిగే ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..చేప తలలో ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. చేపలతోని ఇతర భాగాలతో పోల్చితే తలకాయలో ఈ కంటెంట్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే చేప తలలో తగినంత ప్రోటీన్ కూడా ఉంటుంది. అందుకే ప్రోటీన్ లోపాన్ని జయించాలంటే కచ్చితంగా చేప తలకాయ తీసుకోవాలని సూచిస్తున్నారు. కండరాల నిర్మాణంతో పాటు, సెల్ పనితీరును మెరుగుపరచడంలో కూడా చేప తలకాయ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా చేప తలకాయ బాగా పనిచేస్తుంది. ఇందులోని సంతృప్త కొవ్వు శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా అడ్డుకోవడంలో ఉపయోగపడుతుంది. దీంతో గుండె సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. మెరుగైన కంటి చూపు కోసం కూడా చేప తలకాయ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఉండే విటమిన్ ఏ కంటి చూపును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రెటీనా కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇక చేప తలో ఉండే పోషకాలు మధుమేహం, ఆర్థరైటిస్ రోగులకు కూడా మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

## ఖాళీ కడుపుతో వెల్లుల్లిని తేనెతో కలిపి తింటే ఏమవుతుందో తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరు..!



వెల్లుల్లిని తేనెలో నానబెట్టి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది యాంటీబయాటిక్‌గా పనిచేసే సూపర్ ఫుడ్. శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగిస్తుంది.జలుబు, దగ్గు నుండి ఉపశమనం పొందడానికి వెల్లుల్లి, తేనె కలయిక చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రెండింటిలోనూ శరీరాన్ని వెచ్చగా ఉంచే గుణాలు ఉన్నాయి. తేనె, వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి గొంతు నొప్పితో పాటు మంటను తగ్గించడంలో సహాయపడతాయి.వెల్లుల్లి, తేనె మీ శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండె ధమనుల్లో పేరుకుపోయిన కొవ్వును తొలగించడంలో సహాయపడే గుణాలు ఈ రెండింటిలోనూ ఉన్నాయి. ఇది మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.వెల్లుల్లి, తేనె కలిపి తీసుకుంటే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం, విరేచనాలు, అసిడిటీ, కడుపునొప్పి వంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు. ఇందులో అధికంగా యాంటీ యాక్సిడెంట్స్, ఫ్రీ రాడికల్స్ ఉంటాయి. ఇవి చర్మానికి ఎంతగానో మేలు చేస్తాయి. దీని వల్ల చర్మం నిగనిగలాడుతుంది. ఎంతో యవ్వనంగా మెరుస్తుంది. దీనితో పాటు చర్మంపై ముడతలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారని చెబుతున్నారు.రాత్రిపూట గాజు సీసాలో తేనె వేసి, అందులో కొన్ని పొట్టు తీసిన వెల్లుల్లి రెబ్బలు వేయండి. ఇప్పుడు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ సీసా నుండి ఒకటి నుండి రెండు వెల్లుల్లి రెబ్బలు తీసుకొని ఖాళీ కడుపుతో నమిలి తినేయండి. మీరు దీన్ని అల్పాహారంతో లేదా రాత్రి భోజనం తర్వాత కూడా తీసుకోవచ్చు. ఉదయం పూట తేనెలో నానబెట్టిన వెల్లుల్లి ఒకటి లేదా రెండు రెబ్బలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది.

## ఫార్మా కంపెనీపై ఎందుకంత ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ డీకే అరుణ

సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ..ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు.లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు.సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

## వామ్మో..రోజూ ఖాళీ కడుపుతో లవంగాలు తింటే ఇన్ని లాభాలా..?



నోటిపూత, గొంతు నొప్పికి లవంగం ఔషధం. రోజూ లవంగాలు తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ నొప్పిని గణనీయంగా తగ్గించుకోవచ్చు. లవంగాలను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. లవంగాలను నమలడంవల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. లవంగాలలోని ఔషధ గుణాలు కాలేయాన్ని ఆరోగ్యం గా ఉంచుతాయి. కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో లవంగాలను నమలడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఖాళీ కడుపుతో లవంగాలను తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు.నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీ బాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు లవంగాలలో పుష్కలంగా ఉన్నాయి. లవంగాలలో సాంప్రదాయ ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది పంటి నొప్పి, నోటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. లవంగాలు జీర్ణక్రియను మెరుగుపరిచే జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటాయి.లవంగాలలో ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి, కె ఉంటాయి. మాంగనీస్ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. లవంగాల లో ఉండే యాంటీమైక్రోబయల్ లక్షణాలు తిమ్మిర్లు, అలసట, విరేచనాలు వంటి వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. లవంగం నూనె చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు కూడా బాగా పనిచేస్తుంది.లవంగాలలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. లవంగం నూనె బ్రాంకైటిస్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

## బాలింతలకు ఇచ్చే ఆహారంలో ఈ పదార్థం తప్పక చేర్చండి.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



డెలివరి తరువాత మహిళలకు మంచి పౌష్టికాహారం అందించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు,పాలు,చేపలు వంటివి తప్పనిసరిగా అందించాలని సూచిస్తున్నారు.అయితే, బాలింతలకు పెట్టే ఆహారంలో బంక లడ్డూలను కూడా చేర్చుకోవటం వల్ల మరింత ప్రయోజనం అంటున్నారు నిపుణులు. ఈ లడ్డూల తయారీకి ప్రత్యేకించి బంక దీనినే గోండ్ కటిరా, గోంద్ కతీరా అని పిలుస్తారు.. ఇది లడ్డూలకు ప్రత్యేక రుచిని అందిస్తుంది. డెలివరీ తర్వాత బాలింతలకు ఎంతో బలవర్ధకం అంటున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఇలాంటి లడ్డూలను తినిపిస్తుంటారు చాలా మంది పెద్దలు. ఇంతకీ ఈ గోండ్ కటిరా లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..గోంద్ కటిరా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, డైటరీ ఫైబర్, మెగ్నీషియం వంటి అనేక మినరల్స్‌తో పాటు విటమిన్లు కూడా ఉంటాయి. గోండ్ కటిరా తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే, ప్రొటీన్ మీ కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో మేలు చేస్తుంది. కణజాలాలను రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో, అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడతాయి. వేసవిలో అరికాళ్లు, కాళ్ల మంట సమస్య ఉన్నవారు గోందు కటిరను తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది. గోండ్ కటిరా తినడం వలన చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఇది ముఖం పై మొటిమలను పోగొట్టడంలో, జుట్టు సమస్యలకు చికిత్స చేయడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. గోండ్ కటీరా చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి చర్మం పొడిబారడం, దురదను తగ్గించడంలో సహాయపడుతుంది. గోండ్ కటిరా కూడా చాలా వరకు ఒత్తిడిని తగ్గించడంలో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. శరీరంలో పేరుకు పోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.

## చావడానికైనా సిద్ధం.. భూములు ఇచ్చేది లేదు : లగచర్ల బాధితులు

చావడానికైనా సిద్ధం కానీ మా భూములు ఇచ్చేది లేదని లగచర్ల బాధితులు స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు సోమవారం ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల సంఘాన్ని కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ దమనకాండను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు చెడ్డపేరు తెస్తున్నారన్నారని.. రేవంత్ సర్కారు బలవంతంగా మా భూములు గుంజుకుంటోందని ఆరోపించారు. మా భూముల కోసం ఆందోళనలు చేసినా ఫలితం లేదని.. కలెక్టర్‌పై దాడులు చేశామనడం అబద్ధమన్నారు. కొన్ని రోజులుగా తిండిపోవడం లేదు.. నిద్రపోవడం లేదన్నారు. మా భూములు నమ్ముకొని మేం బతుకుతున్నం.. మాపై సర్కారుకు ఎందుకింత పగ అంటూ ప్రశ్నించారు. లగచర్ల బాధితురాలు జ్యోతి మాట్లాడుతూ మా లగచర్ల భూములే ప్రభుత్వానికి కావాలా? వేరే భూములు లేవా ? అంటూ ప్రశ్నించింది.మా భూముల కోసం మే ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నామని.. భూములు ఎలా ఇవ్వరో చూస్తామంటూ బెదిరిస్తున్నారన్నారంటూ ఆరోపించింది. ఫార్మా కంపెనీతో వాతావరణం కాలుష్యమవుతుందని.. ఫార్మా కంపెనీతో మా ఆరోగ్యాలు దెబ్బతింటాయని చెప్పింది. చావడానికైనా సిద్ధం కాని మా భూములు ఇచ్చేది లేదని.. ఫార్మా పెట్టేది మా కోసం కాదు.. సీఎం అన్న కోసం పెడుతున్నరని పేర్కొంది. రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు? అంటూ నిలదీసింది. కలెక్టర్‌పై ఎవరూ దాడి చేయలేదు.. కలెక్టర్ కూడా దాడి చేయలేదని చెప్పిన విషయాన్ని గుర్తు చేసింది. ప్రజాభిప్రాయం సేకరించే ప్రాంతంలో పోలీసులు బందోబస్తు పెట్టలేదని.. అర్ధరాత్రి కరెంటు, ఇంటర్‌నెట్ బంద్ చేసి మా ఇండ్లపై దాడి చేశారని వాపోయింది. ఆడపిల్లలపై దాడి చేసే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిది? అంటూ ప్రశ్నించింది. మా వాళ్లను చితక్కొట్టి చిత్రహింసలకు గురి చేశారని.. చిత్రహింసలకు గురి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## ఢిల్లీలో ఒక రోజు ఉంటే 49 సిగరెట్లు తాగినట్టే...

**ఏమిటీ ఏక్యూఐ? :** గాలిలోని దుమ్ము, ధూళి (పీఎం 2.5, పీఎం 10) కలుషితాలు, విషపూరిత వాయువుల శాతాన్ని పరిశీలించి... గాలి నాణ్యతను నిర్ధారిస్తారు. దీనిని 'ఏక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)'గా పేర్కొంటారు. ఇది ఎంత ఎక్కువగా ఉంటే... గాలి నాణ్యత అంత దారుణంగా ఉంటుందన్న మాట.దేశంలో ఏ రాష్ట్రంలో ఎంత 'ఏక్యూఐ' ఉందనే గణాంకాలను 'ఏక్యూఐ డాట్ ఇన్' వెబ్ సైట్ ప్రకటిస్తూ ఉంటుంది.ఏక్యూఐ డాట్ ఇన్... సోమవారం (నవంబర్ 18న) మధ్యాహ్నం ఢిల్లీలో 978 ఏక్యూఐ నమోదైంది. ఇది ఎంత కాలుష్యం అంటే.. అక్కడి గాలిని 24 గంటల పాటు పీలిస్తే, 49 సిగరెట్లు తాగిన దానితో సమానం.హర్యానా 631 ఏక్యూఐతో రెండో స్థానంలో ఉంది. అంటే 24 గంటల పాటు గాలి పీల్చితే 33 సిగరెట్లు తాగినదానితో సమానం అన్నమాట.గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో బీహార్ (రోజుకు 10 సిగరెట్లు తాగినంత), ఉత్తర ప్రదేశ్ (9.5), ఒడిశా (7.5), బెంగాల్ (7.5), రాజస్థాన్ (7.5), పంజాబ్ (6.5), మధ్యప్రదేశ్ (5.5) తదితర రాష్ట్రాలు ఉన్నాయి.దేశంలో లడక్, జమ్మూకాశ్మీర్, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే గాలి పరిశుభ్రంగా ఉన్నట్టు గణాంకాలు పేర్కొంటున్నాయి.**తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఏక్యూఐ విషయానికొస్తే... ప్రాంతాలను బట్టి 65 నుంచి 130 వరకు ఉంటుంది. 'ఏక్యూఐ డాట్ ఇన్, ఇండియా ఇన్ పిక్సెల్స్' సంస్థల గణాంకాల ప్రకారం... తెలంగాణ, ఏపీలలో గాలి కాలుష్యం రోజుకు రెండు సిగరెట్లు తాగినదానితో సమానం.**అంతటా కాలుష్యం ఉన్నట్టు కాదు :** గాలిలో కలుషితాలు రోజులో వేర్వేరు సమయాల్లో వేర్వేరుగా ఉంటాయి. జనం, వాహనాల రద్దీ, ఫ్యాక్టరీలు పనిచేసే వేళల్లో ఎక్కువగా... అర్ధరాత్రి తర్వాత తక్కువగా ఉంటాయి.ఏదైనా రాష్ట్రంలో ఏక్యూఐ ఎక్కువగా ఉంటే... అది రాష్ట్రమంతటా ఉన్నట్టు కాదు. కేవలం సగటు మాత్రమే.పెద్ద నగరాలు, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నచోట ఏక్యూఐ అత్యధికంగా ఉంటుంది. అడవులు, పూర్తి గ్రామీణ ప్రాంతాల్లో చాలా తక్కువగా ఉంటుంది.ఉదాహరణకు తెలంగాణలోని హైదరాబాద్ లో... ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ లో ఏక్యూఐ ఎక్కువగా ఉంటుంది. మిగతా చోట్ల తక్కువగా ఉంటుంది.

## యాసిడ్‌తో అల్లం పేస్ట్!..

ఒకటో రెండో సందర్భాల్లో 300 కిలోలు కూడా సీజ్ చేశారు. కానీ.. ఈసారి మాత్రం అంతకు మించి.. ఏకంగా 1500 కిలోల అల్లం వెల్లుల్లి పేస్టును అధికారులు సీజ్ చేయటం ఇప్పుడు అంతటా ఆందోళన కలిగిస్తోంది. అయితే.. ఈ టన్నుల కొద్దీ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్టును ప్రముఖ హోటళ్లు, ఫేమస్ రెస్టారెంట్లకే సరఫరా వేస్తున్నారన్న విషయం మరింత షాకింగ్ విషయమే. తాజాగా.. సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్‌పల్లిలో భారీ ఎత్తున కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ని అధికారులు పట్టుకున్నారు. బోయిన్‌పల్లిలోని రాజరాజేశ్వరి నగర్‌లో ఖార్కానాలో "సోనీ అల్లం వెల్లుల్లి పేస్ట్" పేరుతో ఈ కల్తీ బాగోతాన్ని నడిపిస్తున్నారు. ఆదివారం కమిషనర్ టాస్క్‌ఫోర్స్, బోయిన్‌పల్లి పోలీసులు సంయుక్తంగా తయారీ యూనిట్‌పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1500 కేజీల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుబడగా.. మరో నాలుగున్నర లక్షలు విలువ చేసే మెటీరియల్ ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో పోలీసులు మొత్తం 8 మందిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. సోనీ అల్లం వెల్లుల్లి పేస్ట్ యజమాని మహ్మద్ షకీల్ అహ్మద్ పరారీలో ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు.అయితే.. ఈ అల్లం వెల్లుల్లి పేస్ట్ కల్తీ బాగోతం బయటపడటం ఒక ఎత్తయితే.. ఈ దరిద్రాన్ని ఇన్నిరోజులు ఎక్కడెక్కడికి సరఫరా చేశారనే తెలిస్తే.. పై ప్రాణాలు పైనే పోతుంటాయి. జంట నగరాల్లో ఉన్న ప్రముఖ హోటళ్లు, ఫేమస్ రెస్టారెంట్లే వీళ్ల కస్టమర్లని తెలుస్తుంది. పెద్ద పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లే టార్గెట్‌గా ఈ దందా నిర్వహిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఇప్పుడు పట్టుబడిందే 1500 కిలోలంటే.. ఇన్ని రోజులు టన్నులకు టన్నుల ఈ దరిద్రాన్నే పేరు మోసిన హోటళ్లు, రెస్టారెంట్లకు సరఫరా చేసి ఉంటారని తెలుస్తుంది.

## బ్రెజిల్‌లో ప్రధాని మోడీకి సంస్కృత మంత్రాలతో ఘన స్వాగతం

రియో డి జెనీరోలో ప్రధాని నరేంద్ర మోడీకి బ్రెజిల్ ప్రజలు సంస్కృత మంత్రాలతో స్వాగతం పలికారు. అందరూ కలిసి ఒకే సారి మంత్రోచ్ఛరణ చేయడం ఆకట్టుకుంది.కాగా. జీ-20 సదస్సుకు ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తదితరులు హాజరుకానున్నారు. గతేడాది భారత్‌లో జీ-20 సదస్సు జరిగింది. ఇప్పుడు బ్రెజిల్‌లో జరుగుతుంది. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జీ-20 శిఖరాగ్ర సమ్మిట్ జరగనుంది. కాగా.. బ్రెజిల్ సందర్శన ముగించుకుని 19వ తేదీన ప్రధాని గయానాకు వెళ్లనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు మొహమద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు 21వ తేదీ వరకు అధికారిక పర్యటన కొనసాగనుంది. 17 ఏళ్లలో నైజీరియాలో, 1968 తర్వాత గయానాలో పర్యటించనున్న తొలి భారత ప్రధాని మోడీనే కావడం విశేషం.

## కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదు

మన ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని, అవన్నీ ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలన్నా మహేష్ గౌడ్. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నాయన్నారు.కార్యకర్త కూడా సీఎంని కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని, కార్యకర్తలు నారాజ్ అయితే మేం కుర్చీ దిగాల్సిందేనని ఆయన అన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. అంతేకాకుండా..బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని, వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదన్నారు మహేష్ గౌడ్. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని, చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఆయన వ్యాఖ్యానించారు.

## భాజపా నేతలకు భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారు: మంత్రి పొన్నం

"దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ కూటమిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ దేశం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి రాహుల్ గాంధీకి వచ్చిన ఆలోచనే 'భారత్ జోడో యాత్ర'. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు రాహుల్ నడుం బిగించారు. దురదృష్టవశాత్తు గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. మేం అధైర్యపడలేదు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. అప్పుడు దేశవ్యాప్తంగా కులగణన చేసి తీరుతాం. భవిష్యత్తులో భాజపా నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. భాజపాను ఓడించాలి.. దేశాన్ని రక్షించాలి. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అన్న నినాదం ప్రతి ఒక్కరి నినాదం కావాలి" అని పొన్నం అన్నారు.

## కేటీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. లగచర్ల ఘటనలో కలెక్టర్, అధికారుల మీద దాడికి దిగింది కేటీఆర్ అనుచరులేనని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆందోళనలు శాంతియుతంగా చేయడంలో తప్పులేదన్నారు. కానీ లగచర్లలో భూములు లేనివారు... స్థానికేతరులు వచ్చి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు.ఈ ఘటనలో కీలక నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90సార్లు మాట్లాడినట్లు తెలిసిందన్నారు. అతను రేప్ కేసులోనూ నిందితుడిగా ఉన్నట్లు చెప్పారు. సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ గతంలో అంగీకరించారని వెల్లడించారు. గతంలో తాము కూడా నిరసనలు, ఆందోళనలు చేపట్టామని, కానీ శాంతియుతంగా చేశామన్నారు. మూసీ పునరుజ్జీవంపై కేసీఆర్ బయటకు వచ్చి మాట్లాడాలి మూసీ పునరుజ్జీవంపై కేసీఆర్ బయటకు వచ్చి మాట్లాడాలని మంత్రి డిమాండ్ చేశారు. కేసీఆర్ బయటకు వచ్చి వద్దని చెబితే ఆపేయడానికి తాము సిద్ధమన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కేవలం మూసీ ప్రాంతానికి పరిమితమయ్యారని, ఆయన యాదాద్రి జిల్లాలో కూడా పర్యటించాలని సూచించారు.కేంద్రమంత్రిగా ఆయన సింగరేణి గురించి ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. మణిపూర్ ఘర్షణల గురించి ఈ కేంద్రమంత్రులు ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు.ఆర్ఆర్ఆర్ కోసం ఇప్పటికే 90 శాతం భూసేకరణ చేసినట్లు మంత్రి తెలిపారు. జనవరిలో టెండర్లు పిలుస్తామన్నారు. రైతులకు పరిహారం చెల్లించాకే పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. వేల కోట్ల రూపాయలు వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే గత ప్రభుత్వం అప్పగించిందని విమర్శించారు. గత ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టును పక్కకు పెట్టిందని ఆరోపించారు. ఆర్ఆర్ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై నాడు కేంద్రం స్పష్టత కోరితే... ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
మంగళవారం 19 నవంబర్ - 2024



# నిజమే ఆ అరగంట బాలేదు.. కానీ ‘కంగువా’పై జ్యోతిక రివ్యూ


సూర్య హీరోగా శివ దర్శకత్వం వహించిన మూవీ ‘కంగువా’. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈసినిమాపై మిశ్రమ స్పందనలు వచ్చాయి.తాజాగా ఈసినిమాపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు సూర్య సతీమణి, నటి జ్యోతిక. సూర్య భార్యగా కాకుండా ఒక మూవీ లవర్‌గా తాను ఈ రివ్యూ ఇస్తున్నట్లు తెలిపారు.”కంగువా.. అద్భుత చిత్రం. సూర్య నటన విషయంలో ఎంతో గర్వంగా ఉన్నాను. నిజమే మొదటి అరగంట అనుకున్న స్థాయిలో లేదు. అలాగే సౌండ్ చాలా ఎక్కువగా ఉంది. ఎన్నో చిత్రాల్లో లోపాలు ఉంటాయి. ఇలాంటి ప్రయోగత్మక చిత్రాల్లో అలాంటి చిన్న లోపాలు ఉండటంలో తప్పులేదు. మూడు గంటల సినిమాలో కేవలం తొలి అరగంట మాత్రమే కదా సరిగా లేనిది. నిజం చెబుతున్నా.. ఇదొక అద్భుత సినిమాటిక్ అనుభూతిని అందించింది. ఆయన చిత్రాల్లో ఇలాంటి కెమెరా వర్క్‌ను మునుపెన్నడూ చూడలేదు. ఈ చిత్రానికి వస్తోన్న నెగెటివ్ రివ్యూలు చూసి ఆశ్చర్యపోయా. గతంలో విడుదలైన భారీ బడ్జెట్ చిత్రాల్లో మహిళలను తక్కువ చేసేలా డైలాగ్స్ ఉన్నా, సన్నివేశాలు బాగోకపోయినా ఇలాంటి రివ్యూలు చూడలేదు. భారీ యాక్షన్ సన్నివేశాలు, సెకండాఫ్‌లో మహిళలపై చిత్రీకరించిన ఫైట్ సీన్స్, కంగువాపై చిన్నారి ప్రేమ గురించి ఎవరూ మాట్లాడటం లేదు. నాకు తెలిసి రివ్యూ చేసే సమయంలో పాజిటివ్స్ మరిచిపోయినట్లు ఉన్నారు. విడుదలైన తొలి రోజు నుంచే ఇంత నెగెటివిటీని చూడటం బాధగా ఉంది. అద్భుతమైన దృశ్యాన్ని రూపొందించడానికి బృందం ఎంచుకున్న కాన్సెప్ట్, ప్రయత్నానికి తప్పకుండా ప్రశంసలు దక్కాలి” అని జ్యోతిక పేర్కొన్నారు.వెయ్యేళ్ల కిందటి కథకి, వర్తమానానికి ముడిపెడుతూ తెరకెక్కించిన సినిమా ‘కంగువా’. లార్జర్ దేన్ లైఫ్ ట్రెండ్‌కి తగ్గట్టు ఓ భారీ కాన్వాస్‌తో రూపొందింది. కంగువా, ఫ్రాన్సిస్ పాత్రల్లో సూర్య నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. దిశా పటానీ చిన్న పాత్రలో మెరవగా బాబీ దేవోల్ విలన్‌గా మెప్పించారు. గ్రీన్ స్టూడియోస్ పతాకంపై జ్ఞానవేల్ రాజా దీనిని నిర్మించారు.

# రామ్‌గోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో చుక్కెదురు



అరెస్టు నుంచి తనకు రక్షణ కల్పించాలన్న సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ(ఆర్జీవీ) అభ్యర్థనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. అరెస్టుపై ఆందోళన ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని స్పష్టం చేసింది.పోలీసుల విచారణకు మరికొంత సమయమివ్వాలని ఆర్జీవీ విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఉన్నత న్యాయస్థానం.. అభ్యర్థన పోలీసుల ముందు చేసుకోవాలని, కోర్టు ముందు కాదని వ్యాఖ్యానించింది.గతంలో వ్యూహం సినిమా విడుదల సమయంలో చంద్రబాబు, పవన్ వ్యక్తిత్వాలను కించపరిచేలా ఆర్జీవీ పోస్టులు పెట్టారు. దీనిపై తెదేపా మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో కేసును కొట్టివేయాలని వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేసింది.

# పరీక్షల వల్ల ఫహద్ సినిమాకు నో చెప్పా: నజ్రియా



తన తదుపరి చిత్రం ‘సూక్ష్మ దర్శిని’ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటున్నారు నటి నజ్రియా . ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన భర్త ఫహద్ ఫాజిల్ గురించి ఆమె మాట్లాడారు.ఆయన వర్క్‌ని మెచ్చుకున్నారు. గొప్ప నటుడని కితాబిచ్చారు. ‘బెంగళూరు డేస్’ కంటే ముందే ఫహద్ సినిమాలో తనకు అవకాశం వచ్చిందని కానీ తాను అంగీకరించలేదని చెప్పారు.“ఫహద్ నటించిన చిత్రాల్లో నాకెంతో ఇష్టమైన మూవీ ‘ఆర్టిస్ట్’. 2013లో విడుదలైన ఈ సినిమా అవకాశం మొదట నాకే వచ్చింది.ఆ సమయంలో నాకు 12th పరీక్షలు ఉండటం వల్ల దానిని అంగీకరించలేకపోయా. విడుదలయ్యాక ఆ సినిమా చూశా. ఫహద్ యాక్టింగ్ అద్భుతంగా ఉంటుంది. 2014లో వచ్చిన ‘బెంగళూరు డేస్’ కోసం తొలిసారి మేమిద్దరం కలిసి వర్క్ చేశాం.ఆ సమయం లోనే మా మధ్య మంచి స్నేహం ఏర్పడింది. కొంతకాలం డేటింగ్‌లో ఉన్నాం. బయట మేమిద్దరం ఎంతో సరదాగా ఉండేవాళ్లం. కానీ సెట్‌లోకి అడుగుపెట్టగానే తను ఆ పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసేవాడు.చాలా విభిన్నం గా అనిపించేవాడు. అతడు మంచి నటుడు. సెట్‌లో ఉన్నంతవరకే ఆ పాత్రలో ఉంటాడు. పాత్ర ఏదైనా సరే ఇంటి వరకూ తీసుకురాడు.‘జోజీ’లో రోల్ తనపై ఎంతో ప్రభావం చూపించింది. షూట్ పూర్తయ్యాక కూడా ఆ పాత్రలోనే ఉండేవాడు” అని నజ్రియా తెలిపారు. లుక్స్‌ని బట్టి ఫహద్ సీరియస్‌గా ఉంటాడని.. ఎక్కువగా కలవడని అందరూ అనుకుంటారని తెలిపారు. నిజానికి ఆయన చాలా సరదాగా ఉంటాడన్నారు.“సినిమాల గురించి మేమిద్దరం చాలా తక్కువగా మాట్లాడుకుంటాం. ‘కూడే’లో నా రోల్ ఆయనకు బాగా నచ్చింది. ఇదే విషయాన్ని ఎన్నోసార్లు నాతో చెప్పారు. ముఖ్యంగా ఆ సినిమాలో ఆస్పత్రి సన్నివేశాల్లో.. నా నటన బాగుందన్నారు” అని తెలిపారు. తనకు డబ్బింగ్ అంటే అంతగా ఇష్టం ఉండదన్నారు.‘రాజా రాణి’తో తెలుగు వారికి చేరువయ్యారు నజ్రియా. కాలేజీ చదువుతున్నప్పుడే ఆమె ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. ‘బెంగళూరు డేస్’ చిత్రీకరణలో ఫహద్‌తో పరిచయం ప్రేమగా మారింది. కొంతకాలానికి వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు.వీరిద్దరి మధ్య దాదాపు 12 ఏళ్ల వ్యత్యాసం ఉంది.2022లో విడుదలైన ‘అంటే సుందరానికీ’తో ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ‘పుష్ప ది రైజ్’తో తెలుగులో గుర్తింపు అందుకున్నారు ఫహద్ ఫాజిల్.

# ఆ మార్క్ దాటిన ‘లక్కీ భాస్కర్’.. కలెక్షన్స్ ఎంతంటే?




తక్కువ బడ్జెట్‌తో రూపొందిన సినిమాలు రూ.50 కోట్లు, రూ.100 కోట్లు కలెక్షన్స్ రాబట్టడం విశేషం. దాదాపు రూ.30 కోట్లతో తెరకెక్కిన ‘లక్కీ భాస్కర్’ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.111కోట్లకుపైగా (గ్రాస్) వసూలు చేసింది.ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం పోస్టర్ పంచుకుంది. దీపావళి కానుకగా ఈ సినిమా అక్టోబరు 31న బాక్సాఫీసు ముందుకొచ్చింది.మూడోవారంలోనూ విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రమిది. మీనాక్షి చౌదరి హీరోయిన్. కుటుంబాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించడానికి సాధారణ బ్యాంకు ఉద్యోగి చేసిన రిస్క్ ఏంటన్నది ఈ సినిమా కథాంశం. బ్యాంకింగ్ వ్యవస్థ, స్టాక్ మార్కెట్, భారతీయ మధ్య తరగతి మనస్తత్వాలు... వీటన్నిటినీ మేళవిస్తూ దర్శకుడు ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచారు. భాస్కర్ కుమార్ పాత్రలో దుల్కర్ నటన, నేపథ్య సంగీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగులో దుల్కర్‌కు ఇది హ్యాట్రిక్. ‘మహానటి’, ‘సీతారామం’ తర్వాత ఇప్పుడు మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. ఆయన కెరీర్‌లో రూ.100కోట్ల క్లబ్‌లో చేరిన తొలి సినిమా ‘లక్కీ భాస్కర్’.

# సీరత్ కపూర్ అందాల విందు !

సీరత్ కపూర్ తన సినీ కెరీర్ను 2014లో వచ్చిన రన్ రాజా రన్ చిత్రంతో ప్రారంభించింది. మొదటి చిత్రమే అయినా ఆమె నటనలో చూపిన నైపుణ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఆ సినిమా ద్వారా యూత్ హృదయాలను గెలుచుకున్న సీరత్, గ్లామర్ తో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది.తరువాత ఆమె టైగర్, కృష్ణ అండ్ హిజ్ లీలా, మా వినతా వంటి సినిమాల్లో తన ప్రతిభను ప్రదర్శించింది. ఇటీవల ఆమె భామాకలాపం 2, మనమే వంటి సినిమాల్లో నటించి, తన యాక్టింగ్ స్కిల్ను మరింత మెరుగుపర్చుకుంది. సీరత్ కపూర్ కి కెరీర్లో పెద్ద హిట్ లభించకపోయినప్పటికీ, ఆమె తన గ్లామర్ ప్రదర్శనతో అభిమానులను ఆకర్షించడంలో విజయవంతం అవుతోంది.ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్కు నిత్యం టచ్లో ఉండే సీరత్, తరచుగా ఫోటోషూట్ల ద్వారా తన గ్లామర్ ప్రెజెన్స్ను ఫ్యాన్స్తో పంచుకుంటోంది. తాజాగా ఇన్స్టాలో పోస్ట్ చేసిన ఈ ఫోటోలో ఆమె అందాన్ని హైలెట్ చేస్తూ, తన అందంతో యువతకు మంత్ర ముగ్ధులను చేసింది.అందాల విందు పరిచింది.. సీరత్ కపూర్ కెరీర్లో మంచి ఆఫర్లు కోసం ఎదురుచూస్తూ, తన ఫ్యాషన్ స్టేట్మెంట్ ద్వారా ఇమేజ్ను మరింత పెంచుకుంటోంది.



# ఆసీస్‌తో ఐదు టెస్టులు.. కోహ్లీకి కాస్త అదృష్టం కలిసి వస్తే : సునీల్ గావస్కర్




ఆస్ట్రేలియా, భారత్ మధ్య నవంబర్ 22 నుంచి బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ ప్రారంభంకానుంది. టీమ్‌ఇండియా ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా నేరుగా ప్రపంచ టెస్టు ఛాంపియన్ ఫైనల్‌కు చేరాలంటే ఈ సిరీస్ 4-0తో కైవసం చేసుకోవాలి.అయితే, ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విఫలమయ్యాడు. కోహ్లీ మూడు మ్యాచ్‌ల్లో కలిపి 93 పరుగులే చేశాడు. మరి ఆస్ట్రేలియాతో సిరీస్‌లో అతను ఎలా ఆడతాడో అని అభిమానులు ఆందోళనగా ఉన్నారు. అయితే, ఆసీస్‌పై కోహ్లీ చెలరేగి ఆడతాడని భారత మాజీ బ్యాటర్ సునీల్ గావస్కర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కివీస్‌పై విఫలమవడంతో ఆస్ట్రేలియా పర్యటనలో ఎలాగైనా భారీగా పరుగులు చేయాలనే కసితో ఉంటాడని పేర్కొన్నారు.”కోహ్లీ న్యూజిలాండ్‌పై పరుగులు చేయకపోవడంతో ఆస్ట్రేలియాలో భారీగా రన్స్ చేయాలనే కసితో ఉన్నాడు. గత ఆసీస్ పర్యటనలో అడిలైడ్‌లో జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 36 పరుగులకే ఆలౌటైంది. అయితే, ఫస్ట్ ఇన్నింగ్స్‌లో కోహ్లీ 70కిపైగా (74) పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో నాకు గుర్తున్నంత వరకు అతను రనౌటయ్యాడు. అడిలైడ్ మైదానంలో కోహ్లీ నిలకడగా ఆడాడు. అతనికి ఈ మైదానం సుపరిచితం. ఇక, ప్రస్తుతం తొలి టెస్టు జరిగే పెర్త్ స్టేడియం విషయానికొస్తే.. అక్కడ కోహ్లీ 2018-19లో అత్యుత్తమ సెంచరీ సాధించాడు. అతను ఈ మైదానాల్లో అద్భుతమైన ప్రదర్శన చేశాడు. ఇది కోహ్లీకి అదనపు ఆత్మవిశ్వాసాన్నిస్తుంది. అయితే, ఇన్నింగ్స్ ఆరంభంలో కోహ్లీకి కాస్త అదృష్టం కలిసి రావాలి. అతను క్రీజులో కుదురుకుని శుభారంభం చేస్తే భారీగా పరుగులు చేస్తాడు’ అని గావస్కర్ విశ్లేషించారు.

# తొలి టెస్టే కీలకం.. గెలిస్తే మనదే ఆధిపత్యం : హర్భజన్



ప్రతిష్ఠాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఆడేందుకు భారత్ సిద్ధమవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన అనంతరం టీమ్‌ఇండియా ఆడుతున్న సిరీస్ కావడం..డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే ఈ సిరీస్‌లో విజయాలు కీలకమవడంతో.. అందరి దృష్టి దీనిపైనే ఉంది. మరోవైపు జట్టును గాయాల బెడద వెంటాడుతుండగా.. తొలి టెస్టుకు దాదాపు రోహిత్ శర్మ అందుబాటులో ఉండటం లేదు. ఈనేపథ్యంలో మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ జట్టుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ విజయవకాశాల పైనా స్పందించాడు.టీమ్‌ఇండియా ఇటీవల ప్రదర్శనను పట్టించుకోనని.. ఆస్ట్రేలియాలో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయని హర్భజన్ పేర్కొన్నాడు. “విజయావకాశాలు ఇద్దరికీ 50-50గా ఉన్నాయి. ఇటీవల భారత్ ఆడిన ఆటను నేను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఎందుకంటే ఆ పరిస్థితులు భిన్నం. గొప్ప బ్యాటర్లు కూడా బ్యాటింగ్ ఎలా చేయాలో తెలియదన్నట్లు న్యూజిలాండ్‌పై ఆడారు. సీనియర్లు వెళ్లి రంజీల్లో ఆడాలని సూచనలు వచ్చాయి. అయితే.. అది సమస్యను పరిష్కరించదు. ఆస్ట్రేలియాలో మంచి పరిస్థితులు ఉంటాయి. పిచ్‌లు బాగుంటాయి’ అని భజ్జీ ఓ యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషించాడు.టీమ్‌ఇండియాకు తొలి టెస్టు ఎంతో కీలకమని హర్భజన్ పేర్కొన్నాడు. “భారత బ్యాటర్లు బాగా ఆడతారని భావిస్తున్నాను. మనకు పుజారా లాంటి ప్లేయర్ కావాలి. కేఎల్ రాహుల్‌పై చాలా విమర్శలు వస్తున్నాయి. అయితే.. అతడు క్లాస్ ప్లేయర్. విజయావకాశాలు ఇరు జట్లకు సమానంగానే ఉన్నప్పటికీ.. ఆసీస్ వైపే మొగ్గు ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే వారు సొంత గడ్డపై ఆడుతున్నారు. మరోవైపు న్యూజిలాండ్‌తో సిరీస్‌లో వైట్‌వాష్ అయిన భారత్ ఆత్మవిశ్వాసం కొద్దిగా దెబ్బతింది. ఇక ఈ సిరీస్‌లో తొలి టెస్టు చాలా కీలకం. పెర్త్‌లో భారత్ శుభారంభం చేస్తే.. ఆ తర్వాత సిరీస్‌లో గట్టి పోటీనివ్వొచ్చు. ఒకవేళ తొలి మ్యాచ్‌లోనే ఓడితే మాత్రం.. టీమ్‌ఇండియాకు కష్టాలు మరింత ఎక్కువవుతాయి” అని హర్భజన్ స్పష్టంచేశాడు.పెర్త్ వేదికగా నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టుతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఫైనల్‌కు చేరాలంటే ఇరు జట్లకు ఇందులో విజయం సాధించడం ఎంతో కీలకం.

# ఓ గురువులా అశ్విన్ చాలా విషయాలు నేర్పాడు: నాథన్ లైయన్



ఆ ఇద్దరూ ప్రత్యర్థులు. మైదానంలోకి దిగితే తమ జట్ల కోసం వికెట్ల వేట కొనసాగిస్తారు. ఒక్కసారి మ్యాచ్ బయటకు వచ్చేస్తే మాత్రం తాము ఎలాంటి దాపరికాలు లేకుండా చర్చించుకుంటామని ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లైయన్ అంటున్నాడు.అతడు చెప్పేది భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ గురించే కావడం విశేషం. ప్రస్తుతం వీరిద్దరూ మరోసారి తలపడేందుకు సిద్ధమయ్యారు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో భారత్ నవంబర్ 22న తొలి టెస్టు ఆడనుంది. అశ్విన్ స్పిన్ టెక్నిక్స్‌ను చూసి చాలా విషయాలు నేర్చుకున్నానని లైయన్ వ్యాఖ్యానించాడు.”అశ్విన్ అద్భుతమైన బౌలర్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అతడి గణాంకాలే చెబుతాయి. నా కెరీర్‌లో ఎక్కువగా అతడితో తలపడ్డా. పడుతూనే ఉన్నా. అశ్విన్ నుంచి చాలా విషయాలను నేర్చుకున్నా. పరిస్థితులకు త్వరగా ఎలా అలవాటుపడాలనేది అతడిని చూసే తెలుసుకున్నా. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లలో అతడూ ఒకడు. ఓ గురువుగా నాకు ఎన్నో విషయాలు చెప్పాడు. అశ్విన్ బౌలింగ్ ఫుటేజీలను చూస్తూ ఉండేవాడిని. మరోసారి ఇరు జట్ల మధ్య సిరీస్ రసవత్తరంగా మారుతుందని భావిస్తున్నా. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు వెళ్లాలంటే ఈ సిరీస్ అత్యంత కీలకం” అని లైయన్ తెలిపాడు.పెర్త్ వేదికగా జరగబోయే తొలి టెస్టులో కనీసం నలుగురు పేసర్లు ఉండేలా భారత జట్టు చూసుకోనుంది. ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లలో ఒకరికి మాత్రమే అవకాశం దక్కనుందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఈక్రమంలో అశ్విన్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ వ్యాఖ్యానించాడు. “ఇందులో ఎలాంటి చర్చకు ఆ ఆస్కారం లేదు. అశ్విన్ తప్పకుండా తుది జట్టులో ఉండాల్సిందే. అత్యుత్తమ స్పిన్నర్‌ను పక్కన పెట్టలేం. టెస్టు క్రికెట్‌లో స్పెషలిస్ట్ క్రికెటర్లనే బరిలోకి దించాలి. ఆస్ట్రేలియా జట్టులో ఎక్కువమంది ఎడమ చేతివాటం బ్యాటర్లు ఉన్నారు. అశ్విన్ అయితేనే వారిపై ప్రభావం చూపించగలడు” అని గంగూలీ వెల్లడించాడు.




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

|| మంగళవారం 19 నవంబర్ - 2024 || పేజీలు : 4

# స్ఫూర్తి

## లేబరన్నా యాదికున్నదా....

నీ చిన్ననాడుగల్లిలంట
అల్లిబిల్లిగా తిరిగినప్పుడు
ఆయాదులు గుర్తుకున్నాదా

పలకబలపం పక్కనపెట్టి చదువుకు నువ్వు చాపచుట్టి
పొద్దుఅన్నది ఎరగకుండా
దుడ్డే గాళ్ళతో గంతులేస్తివి
ఆచిన్ననాడు చదువుసంధ్యలు లేకపోయేనా
అమ్మనాయన మాటవినక
జుల్సాగా తిరిగితీనని బాధపడితీవా

బుద్ధిలేని మొద్దువయ్యి
బుక్కబువ్వకు జీతముంటివి
బుడ్డగోచి మొలకుచుట్టి ముల్లుగర్ర చేతబట్టి
ఆ బర్లగొర్ల గాసుకుంటా తిరుగుతుంటివా
నీ చుట్టు చేరిన జీవాలతో సోపతి జేస్తివా
అప్పుడు దొరల దగ్గర జీతముండి
గొడ్డుచాకిరి చేస్తినంటూ కుములుతుంటివా.....

కొట్టుకెలితే రేటు తెలువదు
నువ్వు ఎక్కె బస్సుబోడు తెలవదు
అప్పుచేసి కొప్పుపెడితే
అసలు కసలు గామిత్తి పెరిగేనా

ఆ వడ్డీలెక్కల సిక్కుమల్కలల్ల చిక్కుకుంటివా
అప్పుడు అక్షరాలు నేర్చుకుంటే
ఈ బాధలన్నీ తీరిపోయే రోజులొచ్చని తలచి తలచి
కుములుతుంటివా

నాడు చదువుకు దూరమైన బతుకునీకు భారమైన
అందరికీ చదువువుంది అందుబాటులో స్కూలువుంది
ఆ విద్యఫలం అందుకొనుటకు సిద్ధమవ్వాలి
పిల్లలు ఆడుకుంటూ పాడుకుంటూ చదువుకోవాలి
మన బాలలను బడికితోలి
అక్షరజ్ఞానంతో భవితతీర్చి దిద్దుకోమని
చాటి చెప్పాలి..
జగతిన చాటింపు వేయాలి.

**భూతం ముత్యాలు**

# తెలంగాణ అమరవీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్

# బహుమతులు అందజేసిన హరీష్ రావు





**తుర్కయంజాల్, శాసనసభ న్యూస్ నవంబర్ 18 :** ఛాంపియన్ ట్రోఫీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని జె.బి గ్రౌండ్స్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహా రావు నిర్వహించిన తెలంగాణ అమర వీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్(తెలంగాణ చాంపియన్స్ ట్రోపి)కి బహుమతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి , రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ జగన్ మోహన్ రావు , రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్ , విప్లవ్ కుమార్ , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

# ప్రజావాణిలో సమస్యలు సత్వరమే పరిష్కారం

## - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి.

### - రంగారెడ్డి జిల్లా కలెక్టర్,





**శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 18 :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశమ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల వద్ద నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా వెంట వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ అంశాలపై 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ శాఖ - 36 , ఇతర శాఖలకు - 5 మొత్తం 41 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి సంగమం సోషల్ వర్క్ సొసైటీ

## ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

**నాంపల్లి, శాసనసభ జోన్ ప్రతినిధి నవంబర్ 18 :** నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. శ్యామలనాగసేనా రెడ్డి సహకారంతో త్రివేణి సంగమం సోషల్ వర్క్ సోసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లగొండ జిల్లా బాలల సంక్షేమ సమితి మెంబర్ ఈద భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ మానవాళికి ప్రపంచాన్ని చూడటానికి రెండు కండ్లు ఎంత ముఖ్యమో నేడు మానవ జీవితానికి చదువు అంతే ముఖ్యం తప్ప మరో మార్గం లేదని అన్నారు. మనిషిని విద్య ప్రపంచానికి



పరిచయం చెపించటంతో పాటు మన జీవితాలకు తరగని ఆస్తిగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ ఈద శేఖర్ , పాఠశాల సిబ్బంది జి. శ్రీనువాసులు, రవి కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# షరత్తులేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## - సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ

**చండూర్ నవంబర్ 18 (శాసనసభ న్యూస్) :** రైతులు పండించిన ప్రతి గింజను ఎలాంటి షరతు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. సోమవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఆరుకాలంకష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమ శాతం పేరుతోరైతులను రోజుల తరబడికొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో సాగు కోసం రైతు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలను వేగవంతం చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని, తేమతో నిమిత్తం లేకుండా ధాన్యమును కొనుగోలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యము కొనుగోలు చేయకపోవడంతో కురు-స్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడుస్తుంది ఏమోనని భయాందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, ఆ గ్రామ రైతులు బి.నరసింహ,కె.రామలింగం,గంట గణపతి, బోయపల్లి శివలింగం, తదితరులు పాల్గొన్నారు.

# కొండపురం శ్రీశైలం ఘనంగా జన్మదిన వేడుకలు





**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 17) :** బిఆర్ఎస్ పార్టీ నంది వనపర్తి గ్రామ అధ్యక్షుడు కొండపురం శ్రీశైలం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆయనకి శాల్వాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో అంకితమై, భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. అనంతరం మాజీ సర్పంచ్ వర్త్య వత్ రాజు నాయక్, మాజీ ఉపసర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్ రెడ్డి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొరిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ ను కలిసిన నల్లగొండ

## జిల్లా సగర ఉప్పర సంఘం

**చండూర్ నవంబర్ 18 శాసనసభ న్యూస్) :** బీసీ కులాల స్థితి గతులపై అధ్యయనం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ బృందాన్ని నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో భారీగా సగరులు హాజరై తమ కుల స్థితి గతులపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్‌కి, సురేందర్‌కి, బాల లక్ష్మి కి విన్నవించారు. దిన దినంగా దినస్థితికి చేరుకుంటున్న మా సగర జాతిని కాపాడాల్సిన



బాధ్యత మీ కమిషన్ పై ఉందని, బీసీ డి లోంచి బీసీ ఎ లోకి మార్చి మా జాతిని కాపాడాలని, అలాగే భవన నిర్మాణం మా ప్రధాన కుల వృత్తి కావున భవన నిర్మాణ కార్పొరేషన్ లో జాతికి లోన్లు ఇచ్చి ఆదుకోవాలని, మా సగరులు భవన నిర్మాణ రంగంలో కాయకష్టం చేసి నలభై సంవత్సరాలకే జీవచ్చవాలుగా మారుతున్నారు. యాభై సంవత్సరాలకే పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని ఈ సందర్బంగా విన్నవించారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సాగర్, ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సాగర్, కోశాధికారి కొలుగూరి ప్రవీణ్‌సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లెట్ల మారయ్య సాగర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సందు పట్ల లక్ష్మణ్ సాగర్, మాజీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కంచర్ల అంజయ్య, మాజీ కోశాధికారి నేర్లకంటి దయాసాగర్, నేర్లకంటి సుధాకర్, ఆలేటి జగమయ్య, ఉంగరాల సైదులు, బలుగురి లక్ష్మయ్య, సత్తయ్య, రాసాల వెంకటయ్య, నేర్లకంటి కేశవులు నేర్లకంటి నారాయణ, గొల్లూరి యాదయ్య, నేర్లకంటి శంకరయ్య, గంట శ్రీను, గొల్లూరి శ్రీను, నేర్లకంటి పురుషోత్తం, ఉంగరాల అశోక్, కక్కునూరు శివ, నేర్లకంటి వెంకటేష్, నేర్లకంటి రాములు, నేర్లకంటి సత్తయ్య, రాసాల ఆంజనేయులు, గొల్లూరి మోహన్ తదితరులు భారీ సంఖ్యలో హాజరై తమ జాతి సమస్యలను బీసీ కమిషన్ కు విన్నవించారు.



# సీపీఐ(ఎం) చింతపల్లి మండల కార్యదర్శిగా వుండుగుంట్ల రాములు

## - జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం.





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 18 :** సీపీఐ(ఎం) చింతపల్లి మండల కార్యదర్శిగా కుర్మపల్లి గ్రామానికి చెందిన వుండుగుంట్ల రాములు సోమవారం జరిగిన పార్టీ మండల మహాసభలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ... మాట్లాడుతూ,భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకి విముక్తి కోసం, నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని అన్నగారిన వర్గాల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నగారిన వర్గాల హక్కుల కోసం,ప్రజా సమస్యల పరిష్కార కోసం,సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాల నిర్వహిస్తుందని,ప్రజలందరికీ న్యాయం జరగాలని, త్యాగాలు చేసి అమరులైన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఆకర్షితులై చిన్ననాటి నుండి పోరాటాలలో పాల్గొంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం మండల కార్యదర్శి వుండుగుంట్ల రాములు మాట్లాడుతూ... మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందడం కోసం ప్రజల అందరితో కలసి ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల అప్పుడు ప్రభుత్వం అనేక వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, ఎండి సర్దార్,ఆరెకంటి పెద్దయ్య, కడారి బాలయ్య, పోలోజు బ్రహ్మం, చలి చీమల కోటేష్, చిరసవాడ శీను, బచ్చవోని వెంకటయ్య, కడారి కృష్ణయ్య, దండేకర్ ఈశ్వర్ జి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

## మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 17) :** రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరుట్ల గ్రామంలో కార్తీక మాసంలో ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి"బుగ్గ జాతర " ఘనంగా నిర్వహిస్తారు. రంగారెడ్డి జిల్లా, నల్లగొండ జిల్లాల భక్తులు తమ కోరికలు తీర్చుకోవడానికి వేలాదిమంది ఈజాతరలో పాల్గొంటారు. ఈ ప్రత్యేక పూజలో మంచాల, యాచారం కాంగ్రెస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గుర్నాథ్ రెడ్డి, మంకాల దాసు, యాచారం వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, నాయకులు బాసాని బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లిక్కి పాండు రంగారెడ్డి, రమాకాంత్ రెడ్డి, శ్రీనివాస్, అమృత సాగర్, యువ నాయకులు భరత్ రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విభికే రాణి అవినీతి కి అంతే లేదు

ఏపీఎం మేనేజర్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యమే

వి బి కే రాణి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

గ్రూపులో మహిళలకు తెలియకుండా తీర్మానాలు

రుణాలు ఎలా మంజూరు చేస్తారని బ్యాంకు మేనేజర్ ని ప్రశ్నించిన మహిళలు

ఏపిఎం సుదర్శన్ రెడ్డి, వి బి కే అవినీతిలో హస్తము ఉందని ఆరోపణ

మల్కిజ్ గూడలో మహిళా సంఘాలతో సమావేశం



**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 17) :** మహిళలు డ్వాక్రా సంఘాలలో ఆర్థికంగా భరోసా కల్పించాలని బుక్ కీపర్ వరికుప్పల రాణి అక్రమాల పుట్ట ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఝాన్సీ పాత్ర ఎంతైనా ఉంది అని ఆమె అవినీతిపై విచారణ చేపట్టారు. సోమవారం మండల పరిధిలో మల్కిజ్ గూడ గ్రామములో డ్వాక్రా భవనములు ఏపీఎం సుదర్శన్ రెడ్డి, బ్యాంక్ మేనేజర్ తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందిరా గ్రూపులో మొత్తం 15 మంది ఉన్నారు. అందులో 8 మంది వయసు పడగా, మిగతా 4 గురు మాత్రమే రుణాలు పొందినట్లు తెలిపారు. గ్రూపుకు సంబంధమే లేకుండా 20 లక్షలు మంజూరు ఎలా చేస్తారని బ్యాంకు మేనేజర్ ఝాన్సీ ని మహిళా సంఘాలు ప్రశ్నించారు. గ్రూపులో మహిళలకు తెలియకుండానే , తీర్మానాలు లేకుండా నే లోన్లు మంజూరు ఎలా చేస్తారు అని సంఘ సమావేశంలో ప్రశ్నించారు. రుణాలు తీసుకున్న సభ్యులు చనిపోతే రుణాలు కట్టొద్దని ప్రభుత్వాలు చెప్పిన, నలుగురు



సభ్యులు చెల్లిస్తున్నారని ఏపీఎంతోపాటు అధికారులకు తెలిపారు. వి బి కే రాణిని పూర్తి గా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విపికే సంఘ సభ్యులకు తెలియకుండా దొంగ సంతకాలు పెట్టి మేనేజర్ తో కుమ్మక్కైనట్లు ఆరోపించారు. గ్రామంలో 40 గ్రూపు సభ్యుల బ్యాంక్ ఖాతాలు వివరాలను క్షుణంగా పరిశీలించాలని , ఆమె అవినీతిపై విచారణ జరిపి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. అధికారులు వీబికేపై ఆదేశాలు జారీ చేశారు.

# అధికార కాంగ్రెస్ పార్టీకి దళితులు పనికిరారా

## - ఎం ఆర్ పి ఎస్ చండూర్ మండల అద్దక్షుడు ఇరిగి దుర్గాప్రసాద్.



**చండూర్ నవంబర్ 18 (శాసనసభ న్యూస్) :** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెరువులోకి కప్పలు వలే వచ్చిన దొరల మాటలు విని ప్రతిపక్షంలో ఉన్నా పార్టీకోసం పనిచేసిన వారిని దళితులను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దళితులకు గౌరవం లేకుండా పోయింది అని ఎంర్పీఎస్ చండూర్ మండల అధ్యక్షుడు ఇరిగి దుర్గా ప్రసాద్ విమర్శించారు. దొరల చెప్పుడు మాటలు విని కలకొండ వెంకటయ్యను అనే దళితున్ని అకారణంగా చామలపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షున్ని అవమాన కరంగా తొలగించడం ఎంర్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుంద న్నారు. ఒకరిద్దరి మాటలు విని ఆదివారం ఎమ్మెల్యే చామలపల్లి వచ్చిన రోజే ఇది జరగడం అన్యాయమ న్నారు. ఇదేనా ప్రజాపాలన ? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం ? దళితుల పట్ల ఇదేనా మీ ప్రేమ అని నిలదీశారు.దళితులు రాజకీయంగా ఏమాత్రం ఎదిగినా ఓర్వలేక పోతున్నారన్నా రు.బెల్లం చుట్టూ ఈగల వలే ఎమ్ వద్ద చేరి దళితులను అణగదొక్కుతున్నారు , ఈ దొరల కోసమా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసింది , దళితులు మీకు ఓట్లు వేయలేదా? మమ్మల్ని అవమా నిస్తే ఖబడ్దార్ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత బందు 10 నుండి 12 లక్షలకు పెంచుతుతామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. కొందరు మండల కాంగ్రెస్ నాయకులు,ఎమ్మెల్యే దీనికి సమాధానం చెప్పాలన్నారు. స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ భరతం పడతామని ఇరిగి దుర్గాప్రసాద్ ఎంర్పీఎస్ చండూర్ మండల అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏపీఎం, సీసీని సస్పెండ్ చేయాలి

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య : ఎమ్మార్పీఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ బండిమీది కృష్ణ**



ఎమ్మార్పీఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ బండి మీధి కృష్ణ



విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య

- మల్కీజ్ గూడ వి బి కే పై పూర్తి విచారణ చేపట్టాలి
- ఏపీఎంను, సీసీని విధుల నుంచి తొలగించాలి
- అన్ని గ్రామాల్లో వి బి కే లపై విచారణ చేయాలి
- పిడి పర్యవేక్షణ లోపం
- ఫిర్యాదు చేసి మూడు నెలలైనా పట్టించుకోవడం లేదు
- అమాయక మహిళలను మోసం చేస్తున్న విబికేలు

**యాచారం శాసనసభ న్యూస్ ( నవంబర్ 18) :** డ్వాక్రా సంఘాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మండల ఏపీఎం సుదర్శన్ రెడ్డిని, సీసీ జంగయ్యను, వి బి కే వరికుప్పల రాణిని ప్రభుత్వం స్పందించి వెంటనే సస్పెండ్ చేయాలని, వారిని విధుల నుంచి తొలగించాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బండిమీద కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ డ్వాక్రా సంఘాలలో వీబీకే లక్షల రూపాయల లో అక్రమాలు చేస్తే విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. అమాయక పేద మహిళల కష్టార్జితం దోచుకొని అక్రమాలకు పాలుపడ్డ వి బి కే రాణి పై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని కోరారు. మూడు నెలల నుంచి మహిళా సంఘాల మహిళలు జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ పిడికి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని డ్వాక్రా సంఘాలలో జరిగిన అక్రమాలను వెలికి తీయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏపీఎంను, సీసీ ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. పై అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# బాలుడి చికిత్స కోసం

## ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ సహాయం

**దేవరకొండ నవంబర్ 18 శాసనసభ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ బాలుడికి వైద్య ఖర్చుల కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆర్థక సహాయం చేశారు నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన టిడిపీ కార్యకర్త పసుపులేటి ఆంజనేయులు కుమారుడికి గుండెలో నాలుగు గదులలో మూడు గదులు మూసుకుపోవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉండటతో హైదరాబాద్ లోని రేయిన్బో హాస్పిటల్ లో చికిత్స కొరకు హాస్పిటల్ యాజమాన్యం మూడు లక్షల యాభై వేల రూపాయలు ఖర్చు అవుతుంది అని తెలిపారు, ఆర్థిక స్థోమత లేకపోవడం తో ఆంజనేయులు తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర పార్టీ నాయకులు నాయకులు జామల్ పూర్ వంశీని సంప్రదించారు, ట్విట్టర్ లో నారా లోకేష్ తెలంగాణ టి టిడిపి కార్యకర్త కుమారుడి వైద్యం కొరకు ఆర్థిక సహాయం చేయాలనీ అభ్యర్తించారు సానుకూలం గా స్పందించిన మంత్రి నారా లోకేష్ టీడీపీ కార్యకర్త కు సహాయం చేయడం తో టీడీపీ నియోజకవర్గ స్థానిక నాయకులు కార్యకర్తలు హర్షం చేశారు






# నూతన గృహ ప్రవేశానికి హాజరైన

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 18 :** చింతపల్లి మండల పరిధిలోని గొడుకొండ్ల గ్రామ మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ గోవర్ధన్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజీ జడ్పీటీసీ హరి నాయక్,మాజి సర్పంచ్ గోవర్ధన్,యాది గౌడ్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





**మంచాల,శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 18** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రీ.శే చేతల సంజీవ దశదినకర్మ సందర్భంగా సోమవారం నాడు జాపాల గ్రామం స్వగృహంలో ఆయన చిత్రపటానికి నివాళు లర్పించిన నాయకులు. మంచాల మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, నాయకులు సొప్పరి దశరథ ముదిరాజ్, ఓరుగంటి మహేష్ గౌడ్, నోముల కృష్ణ, కుమార్,సతీష్, అంజయ్య,కృష్ణ శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపుసంఘం ఎన్నికలు నిర్వహించాలి

## - నేడు ఇబ్రహింపట్నం ఆర్టీసీ డిపో ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా.

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 18 :** ఆర్టీసీ కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ మండల కన్వనర్ పోచమోని కృష్ణ డిమాండ్ చేశారు.సోమవారం మంచాలలో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం 2019 డిసెంబర్ నుండి ఆర్టిసి కార్మిక సంఘాలపై ఆంక్షలను విధించి సంఘాల ప్రమేయం లేకుండా చేసిందని ఆయన అన్నారు.ఆర్టీసీ కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి, ఆర్టీసీలో నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్,ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రానైష్ ను నియమించాలని కోరారు.ప్రజాతంత్ర హక్కులు పునరుద్దించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికొద్యమం పై ఆంక్షలు విధించింది కార్మికుల నుండి ప్రశ్నే రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టారాజ్యంలో నడపడం కోసమే గత ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని విమర్శించారు.డిపో మేనేజర్ నుండి పై వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారు పని గంటలు పనివేళలు పనిభారాలు విపరీతంగా పెంచారు, వారంలో ఆరు రోజులపాటు సింగిల్ డ్యూటీ చేస్తున్నారనీ అన్నారు. సిబ్బంది సరిపోను లేరని ఆప్ క్యాన్సిల్, డబల్ డ్యూటీలు చేయాలని, ఒత్తిడి చేయడమే కాకుండా డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్ వేయమని బలవంతంగా చేస్తున్నారని అన్నారు. మహిళలను కూడా మినాయించకుండా పెరిగిన పని భారం మూలంగా మహిళలను కూడా అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యక్రమా లకు అనుమతి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కార్మికులకు హామీ ఇచ్చింది, అధికారంలోకి వచ్చి 11 నెలలు పూ-ర్తయిన ఇంత వరకు ఆ హామీలు అమలు చేయడం లేదని అన్నారు.ఆర్టీసీ లో నెలకొన్న అనేక సమస్య లు వెంటనే పరిష్కారించాలని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంవైలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ముందు చేపట్టిన ధర్నాలో ఆర్టీసీ కార్మికులు అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమగ్ర కుటుంబ సర్వే కి పూర్తి మద్దతు - డి.ఎస్.పి.



**చండూర్ నవంబర్ 18 (శాసనసభ న్యూస్):** రాష్ట్రంలో జరుగుతున్న కుల గణన కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చండూరు మండల అధ్యక్షులు నేరళ్ళ లింగయన్ తెలియజేసి నారు. ఈ రిజర్వేషన్లు అమలు అయిన కానుంచి ఒక సామాజిక వర్గం మాత్రమే అన్ని రంగాలలో లబ్ధి పొందింది కనుక ఎస్సీ వర్గీకరణ అనే డిమాండ్ సామాజిక న్యాయంగా ఉండాలి అంటే మాదిగలకు ,11% రిజర్వేషన్ కల్పించాలి. అదే విధంగా అన్ని ఉపకులాలను లెక్కించి ఎవరి జనాభా ఎంతో వారి కంత వాటా ఇవ్వాలని అదే విధంగా ఇక్కడ ఎక్కువ శాతం మాదిగలకు అన్యాయం జరుగుతుంది. సామాజిక న్యాయం చేయాలని ఎస్సీ వర్గీకరణ అనేది న్యాయమైన డిమాండ్ అని చండూరు మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు నేరళ్ళ లింగయన్ ఎస్సీ వర్గీకరణ డిమాండ్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు.

# బాలికలకు ఆత్మ రక్షణకు కరాటే శిక్షణ






**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవంబర్ 18 :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బర్ల మంగజగదీష్ యాదవ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసికరాటే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. సమాజంలో ఎదురయ్యే ఘటనలు ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆత్మ రక్షణ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం నాడు బాలికల పాఠశాలలో కరాటే,జూడో,నాంచాక్, సెల్ఫ్ డిఫెన్స్, యోగ తదితర శిక్షణ నిర్వహించడం జరిగింది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకునే బాలికలు శిక్షణ పొందడానికి రావడం జరిగింది. వారికి ఈ సమాజంలో ఎదురయ్యే ఘటనలు ముఖ్యంగా ఈ మధ్యకాలంలో కొందరు అరాచక శక్తులు బాలికలపై క్రూరంగా అరాచకాలు చేయడం జరుగుతోంది. వాటిని ప్రభుత్వం అటు పోలీసులు తో పాటుగా బాలికలు కూడా వారి సెల్ఫ్ ఆత్మ రక్షణ తో కాపాడుకోవడానికి ఈ కరాటే శిక్షణ నేర్చుకొని దేహదారుఢ్యం పెంచుకొని అరాచక శక్తులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అప్పుడే ఈ సమాజంలో బాలికలు స్వేచ్ఛగా తిరగడానికి వీలుంటుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్ల జగదీష్ యాదవ్, కౌన్సిలర్ జెర్కోని బాలరాజు, పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, జోనల్ సెక్రెటరీ పిటి సుశీల, కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్,వీరితోపాటుఉపాధ్యాయులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద రోడ్డు ప్రమాదం

## ఇద్దరు యువకుల దుర్మరణం

### - మృతులు కడ్తాల్ పట్టణానికి చెందిన రాజు, మహేష్ గా గుర్తింపు





**ఆమనగల్,శాసనసభ న్యూస్ నవంబర్ 18 :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన ఘటన హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి కడ్తాల్ టోల్ ప్లాజా సమీపంలో చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు ప్రాణ స్నేహితులు సిద్ధిగారి మహేష్, తుప్పరి రాజు మైసిగండి నుంచి కడ్తాల్ వైపు బైక్ పై వస్తుండగా తెల్లవారుజామున టోల్ ప్లాజా సమీపంలో ఆగివున్న లారీని బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న రాజు, మహేష్ అక్కడిక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను శవ పంచనామా నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.